ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: డ్రైవర్లు విధినిర్వహణలో పడి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ సునీల్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులకు బీపీ, షుగర్, ఈసీజీతో పాటు పలు రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సాయి చరణ్ 107 మంది ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, సహాయ మేనేజర్ రాజశేఖర్, నవీన్ కుమార్, ఆర్టీసీ హెల్త్ అసిస్టెంట్ వనిత ఉన్నారు.

నిందితుడికి మరణశిక్ష విధించాలి

ఖానాపూర్ టౌన్, ఫిబ్రవరి 13: పట్టణంలో ప్రేమ పేరిట షెట్పెల్లి ఆలేఖ్యను కిరాతకంగా హత్య చేసిన నిందితుడికి మరణశిక్ష విధించాలని ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి ఆలెపు పీటర్ అన్నారు. మంగళవారం అంబేద్కర్‌నగర్‌లోని ఆలేఖ్య కుటుంబ సభ్యులను పలు ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. కఠిన శిక్షలు, చట్టాలు ఉన్నప్పుడే ఇలాంటి అఘాయిత్యాలు ఆగుతాయని పేర్కొన్నారు. మహమూద్ ఖాన్, భూక్యా సురేందర్, భోజన్న, భవాని ఉన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

ముధోల్, ఫిబ్రవరి, 13: ముధోల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వడగళ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని బీజేపీ కిసాన్ మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ముత్యం రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ అతిఖోద్దీన్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అకాల వర్షం కారణంగా మొక్కజొన్న, జొన్న, గోధుమ పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. తక్షణమే వాటిని సర్వే చేయించి రైతులకు పరిహారం అందేవిధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, శ్రీనివాస్, తదితరులున్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

సారంగాపూర్, ఫిబ్రవరి 13: మండలంలోని బీరవెల్లి, కొట్ట(బీ), ఆలూర్, చించోలి(బి), ధని, స్వర్ణ తదితర గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం గ్రామాల్లోని మురుగు కాలువలు, రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రం చేయడం తదితర పనులు చేపట్టారు. గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఇందులో గ్రామాల ప్రత్యేక అధికారులు శ్రీదేవి, శ్యామ్‌సుందర్, రాజశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

గెజిటెడ్ అధికారుల సభ్యత్వ నమోదు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: నిర్మల్ పట్టణంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కేంద్ర కమిటీ సభ్యులు ఏలూరి శ్రీనివాస్ రావు, ఏనుగు సత్యనారాయణ ప్రారంభించారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమావేశమై సభ్యత్వ నమోదు చేపట్టారు. సభ్యత్వ నమోదును 15 రోజుల్లో పూర్తి చేసి, కొత్త కమిటీని పారదర్శకంగా ఎన్నుకుంటామని చెప్పారు. కేంద్ర కమిటీ సభ్యులు శ్యామ్, పరమేశ్వర్, ఉపేందర్, రాజేశ్వర్, రామారావు, నిర్మల్ జిల్లా కార్యదర్శి పీజీ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇప్ప ముత్యం రెడ్డి, ప్రవీణ్, సత్యపాల్ రెడ్డి, సురేశ్, మెరాజోద్దీన్, వసంత్ తదితరులున్నారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 13: ఈనెల 16న కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భారత్‌బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం నిర్మల్‌లో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజన్న, బక్కన్న, రాంలక్ష్మణ్, రాజు, చిన్నయ్య, తదితరులున్నారు.
కేంద్రంలలోని మోదీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నంది రామయ్య అన్నారు. మంగళశారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈనెల 16న నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు నూతన్‌కుమార్, గంగారాం, రాజు పాల్గొన్నారు.

మత్తులో యువత

- నిర్మల్ జిల్లాలో గుట్టుగా గంజాయి సాగు, విక్రయాలు
- జల్సాల కోసం చోరీలకు పాల్పడుతున్న యంగర్స్
- గంజాయి స్మోకింగ్ జోన్స్‌గా మారుతున్న పట్టణ శివారు ప్రాంతాలు
- మహారాష్ట్ర నుంచి దిగుమతి

నిర్మల్ జిల్లాలో పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు(ఫైల్)

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: నిర్మల్ జిల్లావ్యాప్తంగా గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిర్మల్ జిల్లా కేంద్రంతోపాటు ఖానాపూర్, భైంసా పట్టణాల్లోని పలు మండలాల్లో అమ్ముతున్నారు. కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా అంతర పంటగా సాగు చేస్తున్నారు. ఇంకా.. అటవీ ప్రాంతాలు, తండాలు, జన సంచారం లేని ప్రాంతాలను ఎంచుకుంటున్నారు. మొదట యువతను బానిసలుగా చేసి తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. మత్తుకు అలవాటు పడి డబ్బులు దొరుకక దొంగతనాలకు పాల్పడుతున్నారు. కాగా.. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ శివారు, నాయుడివాడ శివారు, శాంతినగర్, విశ్వనాథ్‌పేట్‌తోపాటు ఇతర ప్రాంతాలు గంజాయి స్మోకింగ్ జోన్స్‌గా మారాయనడంతో ఆశ్చర్యం లేదు. జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దు కావడంతో యువకులు అక్కడకు వెళ్లి గంజాయి సేవిస్తూ.. వినియోగం కోసం కూడా తెచ్చుకుంటున్నట్లు సమాచారం. ఎక్సైజ్, పోలీసు శాఖలు నిఘాను పటిష్టం చేసి, రవాణాను నియంత్రించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

అధికారుల దాడులు..

– ఖానాపూర్ నియోజకవర్గంలోని అటవీ ప్రాంతం, వ్యవసాయ క్షేత్రాల్లో కొన్నేండ్లుగా గంజాయి సాగు చేస్తున్నారు. అప్పటి సీఐ నరేశ్ కుమార్ దాడులు నిర్వహించారు.
–సారంగాపూర్ మండలంలోని రాజరాజేశ్వర తండాలో గంజాయి సాగు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి రావడంతో దాడి చేసి పట్టుకున్నారు. రాంసింగ్ తండా, బండరేవు తండాల్లోని పంట పొలాల్లో కూడా స్వాధీనం చేసుకున్నారు.
– కుభీర్ మండలంలో గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు.
– తాజాగా నిర్మల్ పట్టణంలో జైనూర్‌కు చెందిన కనకదేవ్ విక్రయిండగా అధికారులు పట్టుకున్నారు.

నాలుగేళ్లలో గంజాయి కేసులు

సంవత్సరం	కేసులు	నిందితులు	స్వాధీనం చేసుకున్నది
2020	07	12	331 గ్రాములు
2021	11	26	10.909 కిలోలు
2022	05	07	3.341 కిలోలు
2023	05	10	100.86 కిలోలు

అడ్డుకట్టకు మార్గాలు..

–మత్తు పదార్థాలకు అలవాటు పడ్డ యువతపై పోలీసు, ఎక్సైజ్ శాఖలు దృష్టి సారించాలి.
–తల్లిదండ్రులు, సన్నిహితులు, స్నేహితులు గమనించి, వ్యసనం నుంచి దూరం చేయవచ్చు.
–యువతకు కౌన్సెలింగ్ నిర్వహించాలని మానసిక నిపుణులు పేర్కొంటున్నారు.
–ఎన్‌జీవోలు, యువజన సంఘాలు, కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తే మార్పునకు అవకాశాలున్నాయి.

నిఘాను పటిష్టం చేశాం..

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతున్నాం. గతంలో కేసులు నమోదైన వారిపై, యువతపై, సాగు చేసిన వారిపై నిఘా పెంచాం. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి దిగుమతి కాకుండా ఉండడానికి పెట్రోలింగ్‌ను పటిష్టం చేశాం. గంజాయి విక్రయించినా, సాగు చేసినా, దిగుమతి చేసిన వారిపై పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తాం.
-జానకి షర్మిల, ఎస్పీ, నిర్మల్

నేడు కోటి కుంకుమార్చన

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: పట్టణంలోని బంగల్‌పేట్ కాలనీ శివారులో ఉన్న రాజశ్యామల పీఠంలో వసంత పంచమిని పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు కోటి కుంకుమార్చన నిర్వహిస్తున్నట్లు శివయోగి కృష్ణారెడ్డి స్వామిజీ తెలిపారు. నిర్మల్ పట్టణంతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి 11 వేల మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొననున్నారని తెలిపారు. ఇప్పటికే 11 వేల మంది మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశామని తెలిపారు. కుంకుమార్చనలో పేరు నమోదు చేసుకున్న మహిళలకే అనుమతి ఉంటుందని భక్తులకు రాజశ్యామల పీఠం సభ్యులు పూజా సామగ్రిని ఉచితంగా అందిస్తామని తెలిపారు. భక్తులు సకాంలో హాజరై తమకు కేటాయించిన గ్యాలరీలలో కూర్చోవాలని తెలిపారు. ఇందుకు సంబందించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పట్టణంలోని రాజశ్యామల ఆలయంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. వారికి తీర్థప్రసాదాలను అందించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

నేడు 20వ వార్షికోత్సవం

మామడ, ఫిబ్రవరి 13: మండలంలోని పొన్కల్ శ్రీనాగదేవత ఆలయ 20వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్షుడు గురిజాల గంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

ఆలయంలో పూజలు

మామడ, ఫిబ్రవరి 13: మండలంలోని కిషన్‌రావు పేట్ గ్రామం పరిధిలోని చెరువు మీది తండాలో శ్రీ జగదాంబదేవి జాతరను మంగళవారం నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు, ఎంపీపీ అమృతా జైసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, రఫీ,బాపయ్య, వసంత్‌రావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంపొందించాలి:ఆర్జేడీ

మాట్లాడుతున్న ఆర్జేడీ సత్యనారాయణ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: విద్యార్థులకు ఇంగ్లిష్ భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్జేడీ సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని శాంతినగర్ బాలికల గురు కుల పాఠశాలలో ఎల్టా(ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్, డ్రామా జిల్లా స్థాయి పోటీలకు మంగళవారం హాజరై ప్రారంభించారు. 26 డ్రామా పోటీల్లో 163 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, ఎల్టా అధ్యక్షుడు కడార్ల రవీంద్ర, కార్యదర్శి భూమన్న యాదవ్, వేణుగోపాల్, రతన్, మనోహర్ రెడ్డి, వివేక్, రామోహ్మన్, సంధ్యారాణి, లక్ష్మి, మోహన్ రావు, గంగాధర్ తదితరులున్నారు.

లైంగిక దాడికి యత్నం

దస్తురాబాద్, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలో ఓ మానసిక దివ్యాంగురాలిపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు. తన ఇంటి సమీపం నుంచి వెళ్తున్న మానసిక దివ్యాంగురాలిని మంగళవారం ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించగా, గమనించిన స్థానికులు సంబంధిత వ్యక్తిని పట్టుకోని పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం

సోన్, ఫిబ్రవరి 13: సోన్ మండలంలోని గంజాల్ ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా 11 మంది విద్యార్థులకు సరస్వతీ అమ్మవారి విగ్రహం వద్ద అక్షరాభ్యాసం చేయించి, వారికి నోటుబుక్స్, పెన్నులు అందించారు. ప్రధానోపాధ్యాయులు ఆర్. రమేశ్‌బాబు, ఉపాధ్యాయురాళ్లు బీ రత్నమాల, బీ రమీల, ఎస్.సునీత, ప్రవళిక, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సరిత, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యూరియాను అధికంగా వాడొద్దు

సోన్, ఫిబ్రవరి 13: యూరియా అధిక వాడకం కారణంగా నేలల్లో ఆమ్లత్వం పెరిగి, సారం తగ్గుతోందని, దీని కారణంగానే దిగుబడులు అంతగా రావడం లేదని సోన్ క్లస్టర్ ఏఈఓ అంబాజీ తెలిపారు. సోన్ మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఎంపీటీసీ రాజేశ్వర్, మాజీ సర్పంచ్ లింగన్న, మాజీ ఉప సర్పంచ్ సాయినాథ్, లింగన్న, శివారెడ్డి, సాయన్న, రాజేశ్వర్, పాల్గొన్నారు.

యూరియా నిల్వల తనిఖీ

నిర్మల్ మండలం చిట్యాల్, వెంగ్వాపేట్‌తో పాటు తదితర గ్రామాల్లోని ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను మండల వ్యవసాయశాఖ అధికారి వసంత్‌రావు తనిఖీ చేశారు. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఈఓ హర్షిత ఉన్నారు.
కడెం, ఫిబ్రవరి 13: వరి, మక్క రైతులు యూరియాను పంటకు అవసరం ఉన్నంత వరకు మాత్రమే వినియోగించుకోవాలని కడెం క్లస్టర్ ఏఈవో సురేశ్ సూచించారు. కల్లెడ గ్రామంలో రైతులకు యూరియా వాడకంపై మంగళవారం అవగాహన కల్పించారు. సందేహాల నివృత్తి కోసం క్లస్టర్ ఏఈవోలను సంప్రదించాలని పేర్కొన్నారు.

స్టడీ సర్కిల్‌ను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 13: గ్రూప్స్ అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్‌ద్వారా ఉచిత శిక్షణ ఇస్తామని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌ను సందర్శించారు. స్టడీ సర్కిల్‌లో పోటీపడే అభ్యర్థులకు అన్ని రకాల మెటీరియల్‌ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈయన వెంట డివిజన్ అధికారి గంగాధర్, ఏవో కలీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులో దూకి ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్, ఫిబ్రవరి, 13: కుభీర్ మండలం పార్డి (బి)కి చెందిన కొంగర్ల రాజు (27) భైంసా మండలంలోని గుండేగాం రంగారావు పల్సికర్ ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం రాజు మూడేళ్లుగా భార్యకు దూరంగా ఉంటున్నాడు. దీంతో ఒంటరితనం భరించలేక, గతంలో రెండు సార్లు ఆత్యహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం తన అన్న అవినాష్‌కు ఫోన్ చేసి ఆత్మహత్య చేసుకుంటున్నాని చెప్పాడు. మంగళవారం మధ్యాహ్నం మృతదేహం లభించింది. అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మేడారానికి ఆర్టీసీ సర్వీసులు

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు నిర్మల్ డిపో నుంచి ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు 29 బస్సులు నడుపుతున్నామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 13: గుజరాత్‌లో ఈ నెలలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు పట్టణానికి చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగంలో ఎంపికయ్యారు. వీరు పోటీల్లో పాల్గొనేందుకు నిర్మల్ పట్టణానికి చెందిన తిరుమల నర్సింగ్‌హోమ్ వైద్యులు రమేశ్‌రెడ్డి, నిర్వాహకులు గణపతిరెడ్డి నిర్వహణ ఖర్చులను ఉచితంగా అందించారు. పద్మనాభగౌడ్, శ్యాముల్, అన్నపూర్ణగౌడ్, ప్రేమలత, సత్తయ్య, సాయిరాజ్, ప్రసాద్, పాల్గొన్నారు.

యువతికి ఘన సన్మానం

కుభీర్, ఫిబ్రవరి 13: మండలంలోని చాత గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీకి చెందిన ఖమ్రుద్దీన్–షమీనాబీ దంపతుల కూతురు సుమేరాబీ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఓపెన్ కేటగిరీలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. దీంతో మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ ఏశల విఠల్, వీడీసీ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో తల్లిదండ్రులతో పాటు సుమేరాబీకి ఘనంగా సత్కరించారు. ప్రవీణ్, సాయినాథ్, పూజారి లక్ష్మణ్, సాయినాథ్, శంకర్, విఠల్, ముత్యం, గంగాధర్, వినాయక్ తదితరులు ఉన్నారు.

చాతలో సన్మానిస్తున్న గ్రామస్తులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కోమల్

విందుశ్రీని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

భైంసా, ఫిబ్రవరి 13: నిర్మల్‌లోని జేవీఎన్ఆర్ పాఠశాలలో విద్యాశాఖ నిర్వహించిన జిల్లా స్థాయి పాటల పోటీల్లో భైంసా పట్టణం అల్పోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని కోమల్ ప్రథమ బహుమతి సాధించిందని పాఠశాల డైరెక్టర్ నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు..

భైంసా, ఫిబ్రవరి13: ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో శనివారం నిర్మల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో నారాయణ పాఠశాలకు చెందిన విందుశ్రీ పాల్గొని మంచి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత అన్నారు. మంగళవారం విద్యార్థినిని అభినందించి మాట్లాడారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇందులో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం కరుణాకర్, తదితరులు ఉన్నారు.

నూతన ఎంపీవోకు సన్మానం

కడెం, ఫిబ్రవరి 13: కడెం ఎంపీవో చిక్యాల రత్నాకర్‌రావును మంగళవారం నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి మొదటిసారి వచ్చిన ఎంపీవోను శాలువాలతో ఘనంగా సత్కరించారు. తాజామాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, ఆత్మ చైర్మన్ కానూరి సతీశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, రైతు సంఘం నాయకుడు దుర్గం లింగన్న, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, కారోబార్ మహేందర్, తదితరులున్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 13: అంకితభావంతో పని చేస్తే గుర్తింపు ఉంటుందని జడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లాలో సుదీర్ఘకాలం జడ్పీ సీఈఓగా పని చేసిన సుధీర్‌కుమార్ వికారాబాద్ జిల్లాకు బదిలీ కావడంతో, మంగళవారం జడ్పీ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ,నారాయణ, డిప్యూటీ సీఈవో శంకర్, అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం పరిశీలన

కుంటాల, ఫిబ్రవరి, 13: మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, వాసవి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్స్ పరీక్షా కేంద్రాన్ని మంగళవారం జిల్లా నోడల్ అధికారి పరుశురాం తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ ప్రసాద్,బీ. సాయిలు, సిబ్బంది ఉన్నారు.

రాంనగర్‌లో మున్సిపల్ చైర్మన్ పర్యటన

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: పట్టణంలోని రాంనగర్‌లో మంగళవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. డ్రైనేజీ సమస్య ఉందని అందిన ఫిర్యాదుతో కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తారక వాణి రఘువీర్, అన్వర్ పాషా, ఏఈ వినయ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దేవిదాస్ తదితరులున్నారు.

విటమిన్ ఏ ద్రావణం అందజేత

నర్సాపూర్ జీ, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు విటమిన్ ఏ ద్రావణాన్ని హెల్త్ అసిస్టెంట్ సుగుణ అందజేశారు. టీచర్ ప్రేమల, ఆశ కార్యకర్త విజయ పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో ప్రతిభ

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 13: పట్టణంలోని ఎస్ఆర్ గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని బీ కీర్తి జేఈఈ ఫలితాల్లో 88.68 శాతం మార్కులు సాధించినట్లు డీజీఎం గోవర్ధన్ రెడ్డి తెలిపారు. విద్యార్థినిని యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. జోనల్ ఇన్‌చార్జి దేవిదాస్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఉన్నారు.

జడ్పీ సీఈవోను కలిసిన ఎంపీడీవోలు

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి 13: జిల్లాకు కొత్తగా వచ్చిన ఎంపీడీవోలు మంగళవారం జడ్పీ సీఈవో సుధీర్ కుమార్‌ను జడ్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బదిలీపై వెళ్తున్న సీఈవోకు సన్మానించారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, జడ్పీ వైస్ చైర్మన్ బాశెట్టి సాగరబాయి రాజన్న, డీఆర్‌డీవో విజయలక్ష్మి, తదితరులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. విద్యుత్‌శాఖ డీఈ నాగారాజు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు సుధీర్‌కుమార్‌ను సత్కరించారు.

25 తులాల వెండి అందజేత

కుంటాల, ఫిబ్రవరి, 13 : మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ దర్వాజా తొడుగు కోసం మాజీ సర్పంచ్ సమతావెంకటేశ్ 25 తులాల వెండి మంగళవారం అందజేశారు. ఆలయ సమితి సభ్యులు జుట్టు సుధాకర్, తాటి శివ, ఏ. శంకర్, బొంతల పోశెట్టి, న్యాలకంటి గజ్జారాం, రాజేశ్వర్, పూజారి గజేంధర్ ఉన్నారు.

సాయిబాబా ఆలయ హుండీ లెక్కింపు

ఖానాపూర్, ఫిబ్రవరి 12: పట్టణంలోని శ్రీసాయిబాబా 27వ వాకోత్సవం, జాతర సందర్భంగా ఆలయానికి రూ. 4,34,920 ఆదాయం సమకూరినట్లు కమిటీ అధ్యక్షుడు అంకం రాజేందర్ మంగళవారం తెలిపారు. కొబ్బరి కాయ, లడ్డూ ప్రసాదాల విక్రయాలు, శివపార్వతుల శాంతి కల్యాణం, దుకాణాల వేలం, భక్తులు సమర్పించిన కానుకలు, బాబా మెడలో హారం, హుండీ ద్వారా ఈ ఆదాయం వచ్చినట్లు చెప్పారు. పలు ప్రాంతాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు వచ్చి బాబాను దర్శించుకున్నట్లు తెలిపారు. ఆలయ కార్యదర్శి కొక్కుల ప్రదీప్, కమిటీ సభ్యులు ద్యావతి రాజేశ్వర్, కట్కం శేఖరయ్య, మహాజన్ జితేందర్ గుప్తా తదితరులున్నారు.

నేరాల నియంత్రణకు సోదాలు

భైంసా, ఫిబ్రవరి, 13: : అసాంఘిక శక్తుల ఆటకట్టించడంతో పాటు నేరాలను నియంత్రించేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. పట్టణంలోని సిద్ధార్థనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ